ఆమెకు నాలుగు.. ఆయనకు మూడు..!

మన రాష్ట్రంలో ఇప్పుడు నిరుద్యోగుల సంఖ్య లక్షల్లో, ఉద్యోగ ఖాళీలు వేలల్లో ఉన్నాయి. ఇంత పోటీని తట్టుకుని ఉద్యోగం సాధించడం అంత తేలికేమీ కాదని, అది 'ఎవరెస్ట్ శిఖరం' ఎక్కడమంత కష్టమని అనేకమంది అనుకుంటూ ఉంటారు. కానీ, పట్టుదలతో ప్రయత్నిస్తే.. 'ఎవరెస్ట్' సంగతేమోగానీ, ఉద్యోగం సాధించడం మాత్రం అసాధ్యమేమీ కాదని ముప్పారపు ఉమ, లింగాల నరేశ్‌బాబు, తమ్మారపు సాయిరాం నిరూపించారు.

ముప్పారపు ఉమ..

కూసుమంచి, మార్చి 1: ఒకటి కాదు, రెండు కాదు, మూడు కూడా కాదు, ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించి, అందరితోనూ 'శభాష్' అనిపించుకుంటున్నది ముప్పారపు ఉమ. ఆమెది, కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామం. తండ్రి సీతారాములు.. నిరుపేద కుమ్మరి, కుండలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లి పద్మకు అనారోగ్యం. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె ఉమకు భర్త, ఏడాది వయసున్న బుడ్డోడు ఉన్నాడు. హైదరాబాద్‌లో నివాసం. ఈమె, కుటుంబ బాధ్యతలు మోస్తూనే పోటీ పరీక్షలు రాసింది. డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్, గురుకుల టీచర్.. ఇలా వరుసగా నాలుగు ఉద్యోగాలకు ఎంపికైంది. డిగ్రీ లెక్చరర్ ఉద్యోగంలో చేరేందుకు సిద్ధమైంది. మల్లేపల్లిలో పాఠశాల విద్య, కూసుమంచిలో ఇంటర్, ఖమ్మం లో డిగ్రీ, రూరల్ మండలం పొన్నెకల్లులో బీఈడీ, ఖమ్మం పీజీ కాలేజీలో ఎంఏ (ఎకనామిక్స్) పూర్తిచేసింది.

లింగాల నరేశ్ బాబు..

ఎర్రుపాలెం, మార్చి 1: సడలని పట్టుదల, అకుంఠిత దీక్షతో అనుకున్నది సాధించాడు లింగాల నరేశ్ బాబు. ఎర్రుపాలేనికి చెందిన అతడు ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించాడు. ఇతడి తల్లిదండ్రులు లింగాల ప్రసాదరావు-సునందమ్మ నిరుపేదలు. నరేష్ బాబు ఇటీవల పోస్ట్ గ్యాడ్యుయేట్ టీచర్‌గా సీఎం నుంచి నియామక పత్రం అందుకున్నాడు. అంతలోనే వెలువడిన జూనియర్ లెక్చరర్, టీజీటీ ఫలితాల్లోనూ ఎంపికయ్యాడు. ఇలా వరుసగా మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. ఈయన 4వ తరగతి వరకు ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాలలో, 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు అన్నపురెడ్డిపల్లిలోని సోషల్ వెల్ఫేర్ల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివాడు. ఖమ్మంలోని ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో డిగ్రీ, గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో పోస్ట్ గ్యాడ్యుయేషన్ (ఎమ్మెస్సీ), వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో బీఈడీ పూర్తిచేశాడు. ఈయన అన్నావదిన పాలిటెక్నిక్ కళాశాలలో, చెల్లి-బావ ఎస్‌జీటీగా పనిచేస్తున్నారు.

తమ్మారపు సాయిరాం..

బోనకల్లు, మార్చి 1: మండలంలోని గోవిందాపురం-ఎల్ గ్రామానికి చెందిన నిరుపేద కూలీలైన తమ్మారపు కోటేశ్వరరావు-అనసూర్యమ్మ దంపతుల కుమారుడు తమ్మారపు సాయిరాం.. రెండు ఉద్యోగాలు (జూనియర్ లెక్చరర్, గురుకుల టీజీటీ) సాధించాడు. గురుకుల టీజీటీ ఫలితాల్లో స్టేట్ 9వ ర్యాంకర్‌గా నిలిచాడు. ఇతడు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి వరకు చదివాడు. నాగార్జున సాగర్‌లోని ఏపీఆర్‌జేసీలో ఇంటర్, ఖమ్మం కవిత కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ, బీఈడీ పూర్తిచేశాడు.

రైతుల పంటలను అంచనా వేయాలి

అందుకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌తో రాష్ట్ర మంత్రి తుమ్మల సమీక్ష

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద ధర్నా ఘటనపై ఆరా

రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయితో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మామిళ్లగూడెం, మార్చి 1: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు వస్తున్న రైతుల పంటలను అంచనా వేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం జరిగిన రైతుల ధర్నా గురించి తెలుసుకున్న ఆయన.. మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయితో ఆ శాఖ అధికారులతో సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్కెట్లలో రైతులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, పంటలకు సరైన గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఇలాంటి ఘటనలకు తావులేకుండా, పురరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం, రైతుల ధర్నా, ఆందోళన గురించి మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి.. మంత్రికి వివరించారు.

ఉప ముఖ్యమంత్రి భట్టికి అంగన్‌వాడీల వినతి

ఉపముఖ్యమంత్రికి సమస్యలను తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఖమ్మం వ్యవసాయం, మార్చి 1: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు వినతిపత్రం అందజేశారు. ముదిగొండ పర్యటనలో ఉన్న భట్టిని శుక్రవారం ఆయా ప్రాజెక్టుల అంగన్‌వాడీలు కలిసి సమస్యలను విన్నవించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ బాధ్యులు జ్యోతి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

రుద్రేశ్వరస్వామి సన్నిధిలో బండి, సండ్ర

స్వామివారిని దర్శించుకుంటున్న ఎంపీ బండి, మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి రూరల్, మార్చి 1: మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన అన్నపూర్ణసహిత మోక్ష రుద్రేశ్వరస్వామివారిని శుక్రవారం హెటిరో డ్రగ్స్ అధినేత, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారివెంట అర్చకులు వెల్లటూరి ప్రసాదాచార్యులు, బొడ్డు శివ, తుమ్మూరు శ్రీరాంప్రసాద్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, జడ్పీటీసీ కూసంపూడి రామారావు ఉన్నారు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఆత్మక మిటీ చైర్మన్ వనమా వాసు ఇంటికి వెళ్లి వారి కుమారుడు లక్ష్మణసాయి దంపతులను ఆశీర్వదించారు.

ఖమ్మం కార్పొరేషన్‌కు అవార్డు

ఖమ్మం, మార్చి 1 : కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ప్రకటించిన పేజల్ సర్వేక్షన్‌లో ఖమ్మం కార్పొరేషన్‌కు అవార్డు దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అమృత పట్టణాల పరిశీలనలో నాలుగు నగరాలకు అవార్డు దక్కగా అందులో ఖమ్మం ఒకటి. నగర ప్రజలకు అందుతున్న మంచి నీరు, వ్యర్థజలాల పునర్వినియోగం(ఎఫ్ఎస్‌టీపీ)పై నిర్వహించిన సర్వేలో ఖమ్మం నగరపాలక సంస్థకు అవార్డు లభించింది. ఈ అవార్డును ఈ నెల 5వ తేదీన న్యూఢిల్లీలో ఇవ్వనున్నారు. అవార్డు రావడం పట్ల నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి ఆనందం వ్యక్తం చేశారు.

ట్రస్మా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా హర్షద్ అహ్మద్

కూసుమంచి, మార్చి 1: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కూసుమంచిలోని గ్లోబల్ రెయిన్‌బో పాఠశాల కరస్పాడెంట్ హర్షద్ అహ్మద్ ఎన్నికయ్యారు. హైదరబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని పడాల రామిరెడ్డి సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, కార్యదర్శి నాయుడు వెంకటేశ్వర్లు, నాయకులు నరసయ్య, శివకృష్ణ, బానోత్ శ్రీనివాస్ అభినందించారు.

గిరిజన క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు 4 నుంచి ఎంపికలు

మామిళ్లగూడెం, మార్చి 1: జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ ఉప సంచాలకురాలు విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి జిల్లాలో రెండు పాఠశాలలతోపాటు హైదరాబాద్ బోయినపల్లి వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాలు ఉంటాయని చెప్పారు. ఇందుకోసం ఈ నెల 4 నుంచి 6 వరకూ ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో జరిగే ఎంపికలకు విద్యార్థులు నేరుగా హాజరు కావాలని సూచించారు. ప్రస్తుతం 4వ తగగతి చదువుతూ 9 నుంచి 11 సంవత్సరాల మధ్య వయసున్న బాలురు, బాలికలు అర్హులని చెప్పారు. పూర్తి వివరాల కోసం జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పోటీ పరీక్షల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, మార్చి 1: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ సహా రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసే ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ పొందేందుకు ఆసక్తిగల ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకుడు కస్తాల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత పరీక్ష ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు 5 నెలలపాటు ఉచితంగా రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ అందిస్తామని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 6లోగా ఎస్సీ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాలకు చెందిన ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు కూడా అర్హులేనని చెప్పారు.

జేవీఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం

సత్తుపల్లి టౌన్, మార్చి 1: పట్టణంలోని జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2, ఎన్‌సీసీ, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వైద్యులు కిరణ్‌కుమార్, రాజేష్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. సేకరించిన రక్తం యూనిట్లను ఖమ్మం నుంచి వచ్చిన ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ సూర్య, వెంకటేశ్వరరావు సహకారంతో ఖమ్మం పంపారు. గణితశాస్త్ర అధ్యాపకుడు శ్రీనివాసరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రామచందర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌ల ఆక్రమణపై దృష్టి పెట్టండి

సీపీ సునీల్ దత్

ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై చర్చిస్తున్న సీపీ సునీల్ దత్

మామిళ్లగూడెం, మార్చి 1 : ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, వాహనదారులకు ఇబ్బందిగా మారిన పుట్‌పాత్‌ల ఆక్రమణపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ పరిస్థితిపై పోలీస్ కమిషనరేట్‌లోని సీపీ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ముందుగా ట్రాఫిక్ పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీపీకి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారానికి, క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక చర్యలకు పూనుకుంటే వాహనదారులకు కొంత మేరకు ఊరట లభిస్తుందని, ఆ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు. సమావేశం దృష్టికి వచ్చిన వేర్వేరు ప్రతిపాదనలను వెంటనే అమలులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ మోహన్‌రావు, ఎస్ఐ రవి పాల్గొన్నారు.

'ప్రసూన' ఆసుపత్రిలో మూడు రోజులు ఉచిత కన్సల్టేషన్

మాట్లాడుతున్న న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ప్రశాంతి కాట్రగడ్డ

ఖమ్మం సిటీ, మార్చి 1: ఖమ్మం ప్రసూన కార్డియాక్, న్యూరో వైద్యశాలలో శుక్రవారం మూడు రోజులపాటు ఉచిత కన్సల్టేషన్ సౌకర్యాన్ని అందిస్తున్నామని డాక్టర్ శ్రీకర్ (కార్డియాలజిస్ట్), డాక్టర్ ప్రశాంతి కాట్రగడ్డ (న్యూరో ఫిజీషియన్) శుక్రవారం పేర్కొన్నారు. తమ వైద్యశాలలో ఈసీజీ, టూడీ - ఎకో, టీఎంటీ, యాంజియోగ్రామ్, హార్ట్ స్టంట్, అత్యాధునిక క్యాథ్‌లాబ్, ఫేస్ మేకర్, ఎమర్జెన్సీ, ఐసీయూ వంటి ప్రత్యేకతలు ఉన్నట్లు చెప్పారు. న్యూరో విభాగంలో కూడా ఈసీజీ, టీసీడీ, నర్వ్ కండిషన్ స్టడీ, క్రానియల్ యాంజియోగ్రామ్ సహా మరికొన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. మూడు రోజులపాటు జరిగే వైద్య పరీక్షల్లో వీటికి కన్సల్టేషన్ ఫీజులేమీ తీసుకోబోమని చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డీఎంహెచ్‌వో డాక్టర్ వరికూటి సుబ్బారావుకు సత్కారం

డీఎంహెచ్‌వో డాక్టర్ వరికూటి సుబ్బారావును సన్మానిస్తున్న పారా మెడికల్ సిబ్బంది

ఖమ్మం సిటీ, మార్చి 1: జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిగా ఇటీవల ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వరికూటి సుబ్బారావుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యారోగ్య శాఖతోపాటు అనుబంధ శాఖల ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలుపుతున్నారు. ఎన్ఎల్ఈపీ పారా మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ బాధ్యులు శుక్రవారం ఆయనను సత్కరించారు. అనంతరం యూనియన్ డైరీని ఆవిష్కరించారు. యూనియన్ బాధ్యులు శాస్త్రి, కృష్ణ, లక్ష్మీనారాయణ, డాక్టర్ వేణుమాధవ్, భోజ్యా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కరుణగిరి మహోత్సవాలు

ప్రసంగిస్తున్న యుగల్‌కుమార్

ఖమ్మం రూరల్, మార్చి 1: ఖమ్మం కరుణగిరిలో పుణ్య క్షేత్ర మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాటి కార్యక్రమంలో సువార్త ప్రసంగీకుడు రెవరెండ్ ఫాధర్ పసుపులేటి యుగల్‌కుమార్ వాక్య పరిచర్య చేశారు. కరుణగిరి డైరెక్టర్ వరప్రసాద రాజు, ఫాదర్లు తప్పెట శౌరి, సూరెపల్లి ఇసాక్, తలపనేని ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులను ఓడించాలి

తిరుమలాయపాలెం, మార్చి 1: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులను ప్రజలు ఓడించాలని సీపీఐ(ఎంఎల్ ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య విజ్ఞప్తి చేశారు. మండలంలోని పిండిప్రోలులోగల రాయల వెంకటనారాయణ భవనంలో శుక్రవారం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కమ్మకొమటి నాగేశ్వరావు, తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, యడ్లపల్లి నవీన్, గోకినపల్లి సరోజన తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో వైద్యశిబిరం

సత్తుపల్లి రూరల్, మార్చి 1: మండల పరిధిలోని చెరుకుపల్లిలో శుక్రవారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఓసీ పీవో ఎం.నర్సింహారావు ప్రారంభించగా వైద్యురాలు శిరీష రోగులను పరిశీలించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇర్సా లలిత జగదీష్, సంక్షేమాధికారి సందీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుట్టు, అల్లికల శిక్షణ ప్రారంభం

తిరుమలాయపాలెం, మార్చి 1: స్వయం సహాయక సంఘాల మహిళలకు కుట్టు, అల్లికల శిక్షణ కార్యక్రమాన్ని మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఏపీఎం మంగమ్మ ప్రారంభించారు. ఇది 15 రోజులపాటు ఉంటుందని, శిక్షణార్థులకు రూ.750 చొప్పున చెల్లిస్తామని అన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వేముల సత్యవతి**, W/o: **సీతారామారావు, వయస్సు : 41** సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం** : ఇ.నెం. 10-4-83, మామిళ్ళగూడెం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద మూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, కూసుమంచి మండల పరిధిలోని, జీళ్ళచెరువు గ్రామ పంచాయితీ పరిధిలోని, జీళ్ళచెరువు రెవిన్యూ గ్రామ సర్వే నెం. (పాసుపుస్తకం ప్రకారం 412ఉ/1, 412ఉ/2) (కన్వర్టన్ ప్రకారం 412/2, 412/3) మింజుమలె నివేశన భాళీ స్థలము ప్లాటు నెం. 32-120.83 చ॥గ॥, ప్లాటు నెం. 33-125.00 చ॥గ॥, ప్లాటు నెం. 34-125.00 చ॥గ॥, వెరశి ఏక ఖండముగా మొత్తం విస్తీర్ణం : 370.83 లేక తత్సమానం 310.06 చ॥మీ॥, **దాక్యుమెంట్ నెం. 7163/2021**గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర :** 1వ వారి వాటాకు రాబడిన ఎ అనుసూచి దాఖలా స్థిరాస్తి, **ఉత్తరం :** ఎక్సిస్టింగ్ రోడ్డు, **దక్షిణం :** ప్లాటు నెం. 35.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు అవార్డు

ప్రిన్సిపాల్ డాక్టర్ జాకిరుల్లాను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 1: ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లాకు ఇంటర్నేషనల్ టైనింగ్ అవార్డు లభించింది. దుబాయికి చెందిన జెనిసిస్ అస్టిమా సంస్థ, ఇండియాన్ సాలిడారిటీ కౌన్సిల్ సంయుక్తంగా ఈ అవార్డును ప్రకటించాయి. ఇటీవల దుబాయిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జాకిరుల్లా ఈ అవార్డును అందుకున్నారు. విద్య, పరిశోధన, అరబిక్ స్టడీస్, పరిపాలన వంటి అంశాల్లో ఆయన అందించిన విశిష్ట సేవలకు గాను ఆయా సంస్థలు ఈ అవార్డును ప్రదానం చేశాయి. కాగా, శుక్రవారం కళాశాలకు చేరుకున్న ఆయనను ఇక్కడి అధ్యాపకులు సన్మానించారు. కళాశాల బాధ్యులు డాక్టర్ బీవీ రెడ్డి, జీవన్‌కుమార్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ గోపి, డాక్టర్ రమేశ్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, డాక్టర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

'రేపట్నుంచి సీపీఐ (ఎంఎల్) యూనిటీ మహాసభలు'

మాట్లాడుతున్న పోటు రంగారావు

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 1. సీపీఐ ఎంఎల్ (మాస్‌లైన్) యూనిటీ మహాసభలను ఈ నెల 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. ప్రజలు వీటిని విజయవంతం చేయాలని కోరారు. కేరళ రాష్ట్రానికి చెందిన ఆ పార్టీ నాయకులు సుభాశ్‌దేవ్, కేజీ రాంచందర్‌లతో కలిసి ఖమ్మంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (ఎంఎల్), సీపీఐ (ఎంఎల్) ఆర్ఐ అనే ఈ మూడు పార్టీలు ఐక్యమై ఒకే పార్టీగా ఏర్పడాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పేరును ఖరారు చేసినట్లు చెప్పారు. 3న పెవిలియన్‌గ్రౌండ్‌లో ఈ పార్టీ యూనిటీ మహాసభ ఉంటుందని, 4, 5 తేదీల్లో భక్త రామదాసు కళాక్షేత్రంలో పార్టీ ప్రతినిధుల సభలు ఉంటాయని వివరించారు. బీజేపీ ప్రభుత్వం రామజపం పేరుతో ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఆ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే

కారేపల్లి, మార్చి 1 : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా, విశ్వనాథపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అప్పాయిగూడెం రైతువేదిక భవనంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం కోటిలింగాల శివాలయం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీలు ఆలోత్ ఈశ్వరీనందరాజ్, వడ్డె అజయ్‌బాబు, నాయకులు బానోత్ రామ్మూర్తి, బానోత్ దేవ్లానాయక్, వాంకుడోత్ గోపాల్, ధరావత్ భద్రు, మేదరి లోనీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TS28TA 1445 ASHOK LEYLAND ECOMET - 2019 MODEL. **2).** TS28TA 9095 ASHOK LEYLAND - DOST 2022 MODEL
Cell:7338930766
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి, మార్చి 1 : మండల పరిధిలోని గౌరిగూడెం 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శరత్ శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గౌరిగూడెం, కొత్తూరు, రేజర్ల, సర్వరాయ షుగర్స్, రాజీవ